## ఆర్యవైశ్యులను వేధిస్తే

# గుణపాఠం తప్పదు

- ఖమ్మం లో విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు సూరి హెచ్చరిక
- ఆర్యవైశ్యుల మంచి తనాన్ని చేతకాని తనంగా చూడొద్దని సూచన
- ఆక్రమణ దారుల చెరనుండి మా భూమిని ఇప్పించండి.. భూ బాధితులు పసుమర్తి లక్ష్మణరావు, కుటుంబ సభ్యుల వినతి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అధికారం ఉందన్న అహంకారంతో ఆర్యవైశ్యులను వేధిస్తే వారికి తగిన గుణపాఠం చెపుతామని ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు సూరి అన్నారు. న్యాయం, ధర్మం కోసం నిలబడాలే తప్ప, తప్పుడు మార్గంలో భూములు కొల్లగొట్టే చర్యలకు దిగడం, దాడులు చేయడం సరికాదని హెచ్చరించారు. శనివారం కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వనమా మాట్లాడుతూ ఖమ్మం నగరానికి చెందిన పసుమర్తి లక్ష్మణరావు, అతని కుటుంబ సభ్యులకు చెందిన భూమిని కొందరు కావాలనే వివాదంలోకి నెట్టి కాజేసేందుకు పన్నాగం పన్నుతున్నారని అన్నారు. వాస్తవంగా ధరణిలో ఎవరున్నారు, డాక్యుమెంటు రిజిస్ట్రేషన్‌లో ఎవరి పేరున రిజిస్టర్ అయి ఉంది, పొలం ఎవరి పేరుతో ఉందో అన్ని కూడా గమనించుకుని దానిప్రకారం నడుచుకోవాలి తప్ప దాడులు చేయడం, భూములు లాక్కోవడం సరికాదన్నారు. మీకు మీ కుల సంఘాలున్నాయి, మాకు మా కుల సంఘాలున్నాయి..ఇరు వర్గాలు కూర్చుని పెద్దమనుషుల సమక్షంలో చర్చించుకుని న్యాయం ఎవరి పక్షాన ఉందో నిరూపించుకుని పెద్దలు చెప్పినట్టే విందాం కానీ అధికారం ఉందని ఇష్టం వచ్చినట్టు వ్యవహరించవద్దన్నారు. అహంతో విర్రవీగితే మాత్రం వారు ఎవరైనా తగిన బుద్ధి చెపుతామని ఆర్య వైశ్యసంఘం మహాసభ హెచ్చరిస్తోందన్నారు. మా మంచి తనాన్ని చేతకాని తనంగా తీసుకోవద్దని అన్నారు.

**ఆక్రమణ దారుల నుంచి మా భూమిని ఇప్పించండి..బాధితలు పసుమర్తి లక్ష్మణరావు**

ఒక వైపు వివాదానికి సంబంధించి కోర్టులో కేసు కొనసాగుతోందనీ, అట్టి భూమిని కాజేసేందుకు కొందరు దౌర్జన్యంగా వచ్చి కోర్టు నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమిస్తున్నారని భూ బాధితులు పసుమర్తి శ్రీనివాసరావు, లక్ష్మణ్ రావుతో పాటు వారి కుటుంబ సభ్యులు ఆరోపించారు. బోనకల్ రోడ్డులో 55 సర్వే నెంబర్ లో భూమిని రీ సర్వే చేయించి న్యాయం చేయాలని వారు మీడియా సమక్షంలో వేడుకున్నారు. 2004 సంవత్సరంలో కొనుగోలు చేసిన తొమ్మిది కోట్ల విలువచేసే భూమిని కొంతమంది భూమిని ఆక్రమిచే యత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి కొనుక్కొని మా ఆధీనంలో ఉన్న భూమిని వివాదం లేవనెత్తి మాకు కాకుండా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు సూరి ఆధ్వర్యంలో నాయకులు వివాదానికి కారణమైన భూమిని పరిశీలించారు. సమావేశంలో మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, పసుమర్తి లక్ష్మణరావు, శ్రీనివాసరావు, ఆర్యవైశ్య



